


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సోమవారం,12 మే 2025
ఏలూరు జిల్లా
పశ్చిమ గోదావరి జిల్లా
8 పేజీలు


## ఆప్కాబ్ ఛైర్మన్, డిసిసిబి ఛైర్మన్‌గా మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు..



**భీమడోలు, మేజర్‌న్యూస్:** ఏపీ ఆప్కాబ్ ఛైర్మన్‌గా ,డిసిసిబి ఛైర్మన్‌గా టీడీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులును నియమిస్తూ ప్రభుత్వం ఆదివారం ఆదేశాలు జారీ చేసింది. గత కొన్ని నెలల క్రితమే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ఉండి నియోజక వర్గ పర్యటనలో గన్ని వీరాంజనేయులును చూసి 'రండి ఆప్కాబ్ ఛైర్మన్ గారు' అని సంబోధించిన విషయం విధితమే. చివరకు ఇప్పుడు ఆయనను నియమిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. దీనితో తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో, కూటమి నేతలు కార్యకర్తల్లో సందడి నెలకొంది.

**సీఎం చంద్రబాబు,లోకేష్‌కు కృతజ్ఞతలు**

ఆంధ్రప్రదేశ్ స్టేట్‌కో–ఆపరేటివ్‌బ్యాంక్ లిమిటెడ్ (ఆప్కాబ్) ఛైర్మన్‌గా

- తరువాయి 2లో..

## డిసిఎంఎస్ ఛైర్మన్‌గా
# చాగంటి మురళీకృష్ణ

### ఫలించిన జనసేన నేత కష్టం

**నరసాపురం,మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ ఆవిర్భావం నుండి ఆ పార్టీలో క్రియాశీలకంగా, అంకితభావంతో పనిచేసిన రాష్ట్ర జనసేన ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న నర్సాపురం కి చెందిన చాగంటి మురళీకృష్ణ ను డిస్టిక్ కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ (డిసిఎంఎస్) ఛైర్మన్ పదవి వరించింది. ఆయన వృత్తి రాజకీయం కాదు వ్యాపారం. ఆక్వా రంగంలో అనుభవం సంపాదించి వ్యాపారం చేస్తూ పదిమందికి ఉపాధి కల్పిస్తూ, ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతూ ముందుకు సాగుతున్నారు. 2014 సంవత్సరంలో పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ ఏర్పాటు చేయటంతో పవన్‌పై ఉన్న

- తరువాయి 2లో..





## భవన నిర్మాణ కార్మికుల బోర్డు ఛైర్మన్‌గా
# వలవల బాబ్జి

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల బోర్డు ఛైర్మన్‌గా వలవల మల్లికార్జునరావు(బాబ్జి)ను రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తూ ఆదివారం ఆదేశాలుజారీ చేసింది. ఆయన నియామకం పట్ల తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం తో సంబరాలు చేసుకున్నారు. కూటమి ఒప్పందంలో భాగంగా తెలుగుదేశం పార్టీ నుండి బొలిశెట్టి శ్రీనివాసు ను అసెంబ్లీ అభ్యర్థిగా ఎన్నిక చేయడంతో ఆనాడు తెలుగుదేశం పార్టీ పెద్దలు బాబ్జికి సముచిత స్థానం కల్పిస్తామని హామీఇవ్వడం జరిగిన కారణంగా రాష్ట్రస్థాయి పదవి లభించడం ఆనంద దాయకమని తెలుగుదేశం శ్రేణులు ఆనందం వెలిబుచ్చారు. పట్టణ అధ్యక్షుడు పట్నాల రాంపండుతెలుగుదేశం నాయకులు బాబ్జికి అభినందనలు తెలియజేశారు.

## ఆక్వా రైతు దంపతుల ఆత్మహత్యాయత్నం

### చికిత్స పొందుతూ భార్య మృతి, ఆందోళనకరంగా భర్త పరిస్థితి

- మిగతా 2 లో..





## వైసిపి ఐదేళ్ల పాలనలో
# రైతులకు చేసిన మేలు సున్న

### కూటమి పాలనలో పెద్ద ఎత్తున అభివృద్ధి..
### 3 గ్రామాల్లో రూ1 కోటి 94 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి 'నిమ్మల'





**యలమంచిలి,మేజర్‌న్యూస్:** వైసిపి ఐదేళ్ల పాలనలో రైతాంగానికి జరిగిన మేలు సున్నా అని, అభివృద్ధి సంక్షేమాన్ని గాలికి వదిలేసారని రాష్ట్ర జల వనరుల అభివృద్ధిశాఖమంత్రి డాక్టర్‌నిమ్మల రామానాయుడు ధ్వజ మెత్తారు.మన రైతు–మన రామానాయుడు కార్యక్రమంలో భాగంగాఆదివారం యలమంచిలి మండలంకొంతేరు,కాజ(పడమర),వరిధనం గ్రామాల్లో రూ. 1.94లక్షలతోచేపట్టనున్న అభివృద్ధి పనులకు కూటమి నాయకులతోకలిసి ఆయన శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా

- తరువాయి 2లో..




## రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణకు బీసీ జేఏసీ నేతల శుభాకాంక్షలు



భీమవరం,మేజర్‌న్యూస్: రాష్ట్ర బీసీ నేత, సీనియర్ బిజెపి నాయకులు పాక సత్యనారాయణ రాజ్యసభ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా పలువురు బీసీ జేఏసీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. చెన్న జనార్ధన్ రావు, తాడేపల్లిగూడెం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సిరిగినీడి విజయ్ కృష్ణ, సీనియర్ లాయర్ గొల్లపూడి శ్యాంసుందర్ ముఖర్జీ కలసి పాక సత్యనారాయణకు అభినందనలు తెలియజేసి సత్కరించారు. ఈ సందర్భంగా చెన్న జనార్ధన్ రావు మాట్లాడుతూ సత్యనారాయణ మొదటి నుంచి నిజాయితీగా, తను నమ్ముకున్న సిద్ధాంతాలతో పార్టీకి పనిచేస్తూ, పార్టీ అధిష్టానం మన్ననలు పొందారని అన్నారు. బీసీ వర్గాలకు చెందిన సత్యనారాయణకు రాజ్యసభ పదవి ఇచ్చి గౌరవించినందుకు బిజెపి అధిష్టానానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. ఏ పార్టీ అయినా కష్టపడి నిజాయితీగా పనిచేసిన బిసి నాయకుల నాయకులను ప్రోత్సహించాలని కోరారు.

## ఆక్వా రైతు దంపతుల ఆత్మహత్యాయత్నం

### చికిత్స పొందుతూ భార్య మృతి, ఆందోళనకరంగా భర్త పరిస్థితి

**పాలకొల్లు,మేజర్‌న్యూస్** : పాలకొల్లు మండలం ఆగర్తిపాలెంలో ఒక ఆక్వా రైతు , అతని భార్య ఆర్థిక ఇబ్బందులు భరించలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. భార్యా భర్తలు పురుగుల మందు సేవించి హాస్పిటల్ పాలయ్యారు. 30 సంవత్సరాలు వయసుగల మాడు శ్రీనివాస్, సంధ్య (26) ఆత్మహత్యాయత్నం చేశారు. ఈ ఘటనలో చికిత్స పొందుతూ భార్య మృతిచెందారు. భర్త ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా అత్త, మామ, కుమార్తె 9 సంవత్సరాల బాలిక ఈ దృశ్యం చూసి కన్నీటి పర్యంతం అయ్యారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి న్యాయం చేయాలని కోరుతున్నారు.

## అక్రమ మట్టి రవాణా జరగకుండా గ్రామ రెవెన్యూ అధికారులు పర్యవేక్షించాలి

నూజివీడు, మేజర్‌న్యూస్:నూజివీడు మండలంలో అన్ని గ్రామాలలో అక్రమ మట్టి రవాణాజరగకుండా మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారులను ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని ఆదేశించడం జరిగిందని తహసిల్దార్ బి.భద్రి తెలిపారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ నూజివీడు మండలం, సుంకొల్లు గ్రామంలో గల చెరువులో అక్రమ రవాణా జరుగుతుందని సమాచారం అందిన వెంటనే సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారి వారు చెరువు దగ్గరికి పంపడం జరిగిందని, గ్రామ రెవెన్యూ అధికారి అక్రమ మట్టి రవాణా ను ఆపివేసి అక్కడి నుంచి పంపడం జరిగిందని, ఆవిధంగా సమాచారం ఇచ్చిన వెంటనే అక్రమ మట్టి రవాణా ఆపడం జరిగిందన్నారు. అంతేకాకుండా మండలంలో అన్ని గ్రామాలలో అక్రమ మట్టి రవాణాచేయకుండా మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, నూజివీడు వారిని మరియు సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారులను పర్యవక్షణ చేయవలసిందిగా ఈఆదేశించడం జరిగిందన్నారు.

## మన్యం కవిని వరించిన జాతీయ పురస్కారం

**చింతూరు, మేజర్ న్యూస్** : ప్రపంచంలోనే అతి పెద్ద సాహిత్య సంస్థగా పేరొంది సాహిత్య చరిత్రలో ప్రభంజనం సృష్టిస్తున్న ఐయస్ఓ గుర్తింపు పొంది తెలుగు భాష – తెలుగు సంస్కృతి తెలుగు వైభవం– తెలుగు సాహిత్యం – తెలుగు కళలు పరిరక్షణ కోసం నిరంతరాయంగా సాహిత్య కార్యక్రమాలతో దూసుకువెళ్తున్న శ్రీశ్రీ కళావేదిక మే 10,11 తేదీలలో ఏలూరులో నిర్వహించిన ప్రపంచ సాహితీ సంబరాలు కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒరిస్సా, ఛత్తీష్ గడ్, గుజరాత్, చెన్నై, కర్ణాటక రాష్ట్రాలనుండి 1000 మందికి పైగా కవులు కళాకారులు, రచయితలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో మన్యం కవి నూనె రమేష్ ను సాహిత్య, సామాజిక రంగంలో చేస్తున్న సేవలనుగుర్తించి "జాతీయ యువ కీర్తి" ప్రతిభా పురస్కారాన్ని శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ సియిఓ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, ప్రపంచ ప్రసిద్ధ గజల్ గాయకులు సన్మానించారు.

## నేడు 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ' నిర్వహణ - ఆర్డీఓ శ్రీరమణి



పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్ : సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహణ జరుగుతుందని, ఆర్డీఓ కె.శ్రీరమణి తెలిపారు. కావున డివిజన్‌లోని 11 మండలాల పరిధిలో గల ప్రజలు ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను సద్వినియోగం చేసుకోవలసినదిగా తెలిపారు.

## స్పోకెన్ ఇంగ్లీష్, పుస్తక పఠనంపై విద్యార్థులకు అవగాహన



### – పాఠకులకు జిగిని రాజేష్ ఖన్నా కూలింగ్ వాటర్ ఫిల్టర్ బహుకరణ

**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్** :పెద్దాపురం శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణా తరగతులలో భాగంగా గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ఆదివారం ఉపాధ్యాయులు విద్యార్థులకు పుస్తక పఠనం, స్పోకెన్ ఇంగ్లీష్, గణితం, సైన్స్, తెలుగులో నామవాచకాలపై వివరించడం జరిగింది. దీనిలో భాగంగా పెద్దాపురానికి చెందిన ప్రముఖ దాత జిగిని రాజేష్ ఖన్నా గ్రంథాలయ పాఠకుల ఉపయోగార్థం కూలింగ్ వాటర్ ఫిల్టర్‌ను బహుకరించారని, గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జిగిని రాజేష్ ఖన్నా డిఎస్సీ అభ్యర్థుల ఉపయోగార్థం స్టడి మెటిరియల్ అందజేశారని, ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిగిని రాజేష్ ఖన్నాను, వారి తండ్రి జిగిని లక్ష్మణరావును శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత తెలుగు లెక్చరర్ డా.జోశ్యుల కృష్ణబాబు, రాళ్ళపల్లి వెంకటేశ్వరరావు, గ్రంథాలయ సిబ్బంది బుల్లియ్య, కొమ్మన అప్పారావు, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యధావిధిగా గ్రీవెన్స్ కార్యక్రమం

**అమలాపురం,మేజర్‌న్యూస్** : ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమం ఈనెల 12 సోమవారం ఉదయం 10 గంటలనుండి యధావిధిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టరేట్లోని గోదావరి భవన్ లో జరుగునని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ సమస్యలను జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువచ్చి పరిష్కార మార్గాలు పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లాస్థాయితోపాటు డివిజన్, మండలం,మున్సిపల్ స్థాయి లో కూడా గ్రీవెన్స్ కార్యక్రమం జరుగునని కలెక్టర్ పేర్కొన్నారు. డివిజన్ స్థాయి గ్రీవెన్స్ కార్యక్రమం జిల్లాలోని మూడు రెవెన్యూ డివిజనల్ అధికారుల కార్యాలయాలలో జరుగుతాయని డివిజనల్ స్థాయి అధికారులు అందరూ సంబంధిత రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయాలలో పాల్గొంటారన్నారు.

## ఆప్కాబ్ చైర్మన్, డిసిసిబి చైర్మన్‌గా మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు..

మొదటిపేజి తరువాయి

ఏలూరు జిల్లాఉంగుటూరు మాజీఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు నియమితులయ్యారు. ఈమేరకు ఆదివారం సాయంత్రం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అదేవిధంగా ఏలూరు జిల్లా డీసీసీబీ (డిస్ట్రిక్ట్ కో–ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్) ఛైర్మన్ గా కూడా గన్ని బాధ్యతలు నిర్వర్తించనున్నారు. ఈ సందర్భంగా ఆదివారం సాయంత్రం భీమడోలులోని గన్ని కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చారు, స్వీట్లు పంచి సంతోషం వ్యక్తం చేసారు. గన్నిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా గన్ని మాట్లాడుతూ సామాన్యుడైన తనకు ఇంత గొప్ప పదవిని ఇచ్చిన సీఎం చంద్రబాబు నాయుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు గన్ని కృతజ్ఞతలు తెలిపారు. అప్కాబ్ చైర్మన్, జిల్లా డీసీసీబీ చైర్మన్ గా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని గన్ని తెలిపారు.

## డిసిఎంఎస్ చైర్మన్‌గా చాగంటి మురళీకృష్ణ

మొదటిపేజి తరువాయి

అభిమానంతో ఆ పార్టీలో చేరారు. సాధారణ కార్యకర్తగా చేరినప్పటికీ పార్టీని భుజాన వేసుకుని తనదైన శైలిలో అభివృద్ధి కోసం కృషి చేశారు. తండ్రి చాగంటి ఉమా నాయుడు ఇచ్చిన స్ఫూర్తితో చాగంటి ఉమా నాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటుచేసి ఎన్నో సేవా కార్యక్రమాలకు కేంద్ర బిందువుగా మారారు. ఎవరైనా కష్టాల్లో ఉంటే ఆయన చలించిపోతారు. తనకున్న దానిలో ఎంతో కొంత సహాయం చేస్తేనే గాని అక్కడ నుండి బయటకు వెళ్లరు. నియోజకవర్గంలో ఎవరికి కష్టం వచ్చినా వారి తలుపు తట్టి నేనున్నానని భరోసా ఇస్తారు. డొక్కా సీతమ్మ మొబైల్ అన్న క్యాంటీన్ ఏర్పాటుచేసి జన సమూహం ఉన్న ప్రాంతాల్లో అన్నదానం చేస్తూ ఉంటారు. పార్టీ విషయానికి వస్తే గడచిన పంచాయతీ ఎన్నికల్లో, 2019 అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి విశేష కృషి చేశారు. ఈ విషయాలను గమనించిన పార్టీ అధిష్టానం జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టబెట్టింది. ప్రతినెల కొంతమందికి నిత్యవసర సరుకులు అందజేస్తూ తండ్రి ఆశయాలకు అనుగుణంగా ఆయన పని చేస్తున్నారు. తాజాగా జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ గా నియమిస్తూ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నియామక పత్రాన్ని అందించారు.కాగా మురళీకృష్ణ కు ఫోన్ల ద్వారా, వ్యక్తిగతంగా ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

## వైసిపి ఐదేళ్ల పాలనలో రైతులకు చేసిన మేలు సున్న

మొదటిపేజి తరువాయి

ఆయా గ్రామాల రైతులు, మహిళలు, గ్రామస్తులుమంత్రి రామానాయుడు కు ఘనంగా స్వాగతం పలికారు.నుదుట తిలకందిద్ది హారతులు పట్టారు. కూటమి ప్రభుత్వం 10 నెలల పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ గత వైసిపి ఐదేళ్ల పాలనలో గిన్నె మట్టి, తట్ట కంకర, అర బస్తా సిమెంట్, రూపాయి ఖర్చువంటి ఏఒక్క పనికి నోచుకోలేదని తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన పది నెలల పాలనలో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిచ్చామన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలో ప్రతిరోజుఅభివృద్ధిపనులకు శంకుస్థాపనలు ,ప్రారంభోత్సవాల చేసుకోవడం జరుగుతుందన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో సమస్యలు పేరుకుపోయాయని, పంచాయతీలు నిర్వీర్యం అయినట్లు తెలిపారు. పంచాయతీలకు వచ్చే ఆర్థిక సంఘం నిధులనుమళ్లించి చిల్లిగవ్వకూడాలేకుండా చేశార న్నారు. కనీసం ఇంటింటి చెత్త కార్మికులకుబిల్లుచెల్లించడం గాని,సురక్షిత తాగునీరు అందించేందుకు ఫిల్టర్బెడ్ మరమ్మతు లు, ఇసుక మార్పిడికి రూపాయి లేకుండా చేసాడన్నారు. నేడు కూటమి ప్రభుత్వంఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతుం దన్నారు. తమది మాటల ప్రభుత్వంకాదు చేతల ప్రభుత్వం అన్నారుఈకార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కోడి విజయభాస్కరరావు,టిడిపినాయకులు బోనంవెంకట నరసింహా రావు(నాని), టిడిపి మండల మండల అధ్యక్షులు మామిడి శెట్టి పెద్దిరాజు, పీతల శ్రీనివాస్, మాత రత్నరాజు కెరాథ, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 150 మంది పంచాయతీ కార్మికులు ఏఐటియుసిలో చేరిక




**ఏలూరు,మేజర్‌న్యూస్:** స్థానిక స్ఫూర్తి భవన్లో ఆదివారం ఏపీ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఏ ఐ టి యుసి) నందు గ్రామ పంచాయతీల నందు పనిచేస్తున్న 150 మంది పంచాయతీ కార్మికులు చేరారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఆర్ శ్రీనివాస్ డాంగే అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలోజిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వర రావు , ఏలూరు జిల్లా గౌరవ అధ్యక్షులు కే కృష్ణమాచార్యులు, సిపిఐ జిల్లా సమితి కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పి కిషోర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల నందు పారిశుద్ధ్య కార్మికులు కనీస వేతనాలు కూడా లేకుండా వెట్టి చాకిరి చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా టెండర్ విధానం అమలు చేస్తున్నారని అన్నారు. తెల్లవారుజామున లేచి ఎండ వానలను సైతం లెక్కచేయకుండా గ్రామాల్లోని చెత్తాచెదారం అంతా శుభ్రం చేసే కార్మికులకు కనీస వేతనం ఉద్యోగ భద్రత కల్పించకపోవడం అన్యాయమని అన్నారు .పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులకు జీరో వన్ జీరో పద్దు ద్వారా ట్రెజరీ జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ పిఎఫ్ ఈఎస్ఐ వర్తింపచేయాలని డిమాండ్ చేశారు.

ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాస్, ఏ ఐ టి యు సి ఏలూరు ఏరియా కార్యదర్శి ఏ .అప్పలరాజు, ఏఐటియుసి నాయకులు బి జగన్నాథ రావు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు తమ హక్కుల కోసం పోరాడాలని దానికి మున్సిపల్ యూనియన్ నుండి సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు.ఈ సభలో పంచాయతీ కార్మికులు సుమారు 150 మంది ఏ ఐ టి యు సి సంఘములో చేరిన సందర్భంగా సీనియర్ నాయకులు ఏలూరు ఏరియా అధ్యక్షులు కే కృష్ణమాచార్యులు చేతులు మీదుగా సభ్యత్వం స్వీకరించడం జరిగింది.

## ఆంధ్రప్రదేశ్ టైలర్ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్‌గా ఆకాశపు స్వామి



**తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీని నమ్ముకుని పార్టీ కార్యకర్తగా అనేక పదవులలో అపార అనుభవం గడించిన ఆకాశపు స్వామిని నేడు తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ టైలర్ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్గా ఆకాశపు స్వామి ఎన్నిక చేయడం కార్యకర్తల్లో ఉత్తేజాన్ని నింపింది. ఆకాశపు స్వామి అసలు పూర్తి పేరు ఆకాశపు వరాహ వెంకట లక్ష్మి నరసింహ స్వామి. టైలర్ అసోసియేషన్ సంఘ సభ్యునిగా అధ్యక్షునిగా పట్టణ, జిల్లా, రాష్ట్రస్థాయిలో అనేక పదవులలో విశిష్ట సేవలు అందించిన స్వామికి ఆంధ్రప్రదేశ్ టైలర్ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్గా పదవి లభించడం సందర్భంగా పలువురు పట్టణ ప్రముఖులు తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు అభినందనలు తెలియజేశారు.

## దమయ్యపర్తి డ్రైన్ పనులు పరిశీలించిన మంత్రి రామానాయుడు





**పాలకొల్లు, మేజర్‌న్యూస్:** పట్టణంలో రూ 14 కోట్లతో శరవేగంగా జరుగుచున్న దమయ్యపర్తి డ్రైన్ నిర్మాణ పనులను మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ఆదివారం పరిశీలించారు. జరుగుతున్న ప్రతి పని వద్దకు వెళ్లి పరిశీలించారు.సంబంధిత ఏజెన్సీ, అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ త్వరితగతిన పనులు పూర్తిచేసేదుఃఖదాయిని నుంచి ఉపశమనం కలిగిస్తామన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో అర్ధరూపాయి పనికి నోచుకోలేదు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాష్ట్ర టిడిపి కార్యదర్శి పెచ్చటి బాబు, పట్టణ టిడిపి అధ్యక్షుడు జీవీ నాయుడు కర్నేన రోజారమణి ధనాని సూర్య ప్రకాష్ మండల బాబి పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన వైసిపి నేత గోపి

**యలమంచిలి,మేజర్‌న్యూస్:** యలమంచిలి మండలం కాంబోట్లపాలెంలో ఆదివారం జరిగిన ఓ వివాహ వేడుకలో వైఎస్ఆర్సిపి పాలకొల్లు నియోజకవర్గ ఇంచార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) పాల్గొన్నారు .నూతన వధూవరులు అనిశెట్టి మల్లికా ,నవీన్ లను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో అనిశెట్టి ధర్మారావు ,గుడాల సురేష్ , కమిడి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రజలు సుభిక్షంగా శాంతియుతంగా ఉండాలి



ఏలూరుమేజర్‌న్యూస్ : ఏలూరు నగరం, ఆంధ్రరాష్ట్రం,భారతదేశం ,సుభిక్షంగా, శాంతియుతంగా ఉండాలని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని వేడుకున్నామని ఏలూరు నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్-ఎస్ఎంఆర్ పెదబాబు దంపతులు అన్నారు. స్థానిక పడమర వీధిలో ఉన్నఎంతో పురాతనమైన ఆలయం. సుమారుగా 1100 సంవత్సరాల క్రితం చాణక్యులు పరిపాలించిన కాలము నాటి దేవాలయంలో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణం జరుగుతున్న సందర్భంగా ఆదివారం మేయర్ నూర్జహాన్ పెదబాబు దంపతులు దేవాలయానికి వెళ్లి స్వామివారిని దర్శించుకుని కల్యాణాన్ని తిలకించామన్నారు. ఎంతో అంగరంగ వైభవంగా జరుగు కళ్యాణం తిలకించడానికి మా కుటుంబ సమేతంగా ఇక్కడికి విచ్చేసి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణాన్ని తిలకించి ఆనందించామన్నారు. 50 మందికి పైగా దంపతులు కళ్యాణంలో కూర్చోవడం కనుల నిండుగా జరుగుతున్న కళ్యాణాన్ని తిలకించడం చూసి ఎంతో సంతోష పడ్డామన్నారు. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారు ఎంతో శక్తివంతమైన స్వామివారన్నారు.పవిత్రతతో స్వామివారిని కోరుకున్న కోర్కెలు తిరుతాయని భక్తులు నమ్మకం అన్నారు. స్వామివారి కల్యాణాన్ని తిలకించడం ఎంతో పుణ్యఫలంగా భావిస్తున్నామన్నారు. భక్తులకు ఉన్న అన్ని సమస్యలతో పాటు ప్రధానంగా వివాహ సమస్యలు ఉన్నవారికి స్వామి వారు విముక్తి కలిగిస్తారని భక్తుల నమ్మక మనీ మేయర్ నూర్జహాన్ పెదబాబు దంపతులు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జున్నూరు కనక నరసింహారావు, దేవరకొండ శ్రీనివాసరావు,పాము పద్మశామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాలిపూడిలో మేరీ మాత పండుగ



**ఏలూరు రూరల్, మేజర్‌న్యూస్:** దేవుని పట్లవిశ్వాసం మానవుని జీవన విధానాన్ని మెరుగుపరుస్తుందని ఆర్ సి ఎం ఏలూరు పీఠాధిపతి డాక్టర్ పొలిమేర జయరావు అన్నారు. ఏలూరు రూరల్ మండలం జాలిపూడి గ్రామంలో విచారణ కర్త ఫాదర్ తోట అంతోని రాజు ఆధ్వర్యంలో ఆదివారం మేరీ మాత పండుగ భక్తిశ్రద్ధలతో జరిగింది. తొలుత మేరీ మాత ప్రతిమను గ్రామంలో అన్ని వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం జాలిపూడి ఆర్సీఎం చర్చిలో పీఠాధిపతి జయరావు ప్రత్యేక దివ్య పూజ అర్పించారు .ఆర్సీఎం సంఘాన్ని అభినందించారు. వేడుకల్లో ఛాన్సలర్ బాబు జార్జ్, సెయింట్ జోసెఫ్ డెంటల్ కాలేజ్ కరస్పాండెంట్ ఫాదర్ జి .మోజెస్ దెందులూరు విచారణ కర్త ఫాదర్ అమ్మన్ రాజా తోపాటు 18 మంది వివిధ ఆర్ సి ఎం సంఘాల ఫాదర్లు ప్రత్యేక దివ్య పూజలో పాల్గొన్నారు.

## ఆప్కాబ్ చైర్మన్ 'గన్ని'కి ఎమ్మెల్యే బడేటి చంటి అభినందనలు



**భీమడోలు, మేజర్ న్యూస్ :** ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు ఆప్కాబ్ చైర్మన్ , ఏలూరు డిసిసిబి చైర్మన్ గా నియమితులైన సందర్భంగా ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఉంగుటూరు గన్ని క్యాంపు కార్యాలయం వద్ద దుశాలువా కప్పి పూల బుకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియచేశారు .ఈ కార్యక్రమం లో ఏలూరు టీడీపీ అధ్యక్షులు పెద్దిబోయిన శివప్రసాద్,ఏలూరు ఏఎంసీ చైర్మన్ మామి ళ్లపల్లి పార్థసారధి, టీడీపీ నాయకులు బెల్లపుకొండ కిషోర్ , తదితరులు పాల్గొన్నారు.

## ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

ఏలూరుజిల్లా,మండవల్లి మండలం, పులపర్రు గ్రామంలో డోర్ నెం: 2-71-1 ఇంటిలో నివాసం ఉంటున్న కొల్లూరి కృష్ణకిషోర్ ( లేటు) గారి కుమారుడు కొల్లూరి చరణ్ భాస్కర్‌కు చెందిన ఒరిజినల్ దస్తావేజులు పోయినవి. పెనమలూరు మండలం కానూరు గ్రామ పంచాయతీలోని పొట్లూరి రెసిడెన్సి-6 లోని ప్లాట్ నెంబర్ 404 లోగల ఆస్తి దస్తావేజు నెం. 4747/2020 ది 02-09-2020 సదరు ఒరిజినల్ దస్తావేజును ది.06-05-2025 పులపర్రు నుండి ముదినేపల్లి మండలం పెదపాలపర్రు గ్రామంలోని నా స్నేహితుని ఇంటికి వెళ్లి అక్కడ నుండి పులపర్రు బయలుదేరినాను.దారి మధ్యలో ముదినేపల్లి వద్ద చూడగా నా వాహనంలో ఉంచిన సదరు ఒరిజినల్ దస్తావేజు కవరు కనిపించలేదు ఎక్కడో మార్గం మధ్యలో పోయినట్లు గుర్తించాను. పరిసర ప్రాంతాల్లో, వస్తున్న రహదారిపై వెతికిన ఆచూకీ కనబడలేదు. ఎవరికైనా దొరికిన యెడల ఈసెల్ నెంబర్‌కు సమాచారం అందించగలరు.

**96036 65555**

# రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణకు బీసీ జేఏసీ నేతల శుభాకాంక్షలు



భీమవరం,మేజర్‌న్యూస్: రాష్ట్ర బీసీ నేత, సీనియర్ బిజెపి నాయకులు పాక సత్యనారాయణ రాజ్యసభ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా పలువురు బీసీ జేఏసీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. చెన్న జనార్దన్ రావు, తాడేపల్లిగూడెం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సిరిగినీడి విజయ్ కృష్ణ, సీనియర్ లాయర్ గొల్లపూడి శ్యాంసుందర్ ముఖర్జీ కలసి పాక సత్యనారాయణకు అభినందనలు తెలియజేసి సత్కరించారు. ఈ సందర్భంగా చెన్న జనార్దన్ రావు మాట్లాడుతూ సత్యనారాయణ మొదటి నుంచి నిజాయితీగా, తను నమ్ముకున్న సిద్ధాంతాలతో పార్టీకి పనిచేస్తూ, పార్టీ అధిష్టానం మన్ననలు పొందారని అన్నారు. బీసీ వర్గాలకు చెందిన సత్యనారాయణకు రాజ్యసభ పదవి ఇచ్చి గౌరవించినందుకు బిజెపి అధిష్టానానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. ఏ పార్టీ అయినా కష్టపడి నిజాయితీగా పనిచేసిన బిసి నాయకుల నాయకులను ప్రోత్సహించాలని కోరారు.

## ఆపరేషన్ సింధూర్‌కు మద్దతుగా ముదినేపల్లిలో ర్యాలీ





ముదినేపల్లి ,మేజర్‌న్యూస్ : ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా ముదినేపల్లి పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి ,డాక్టర్ మనోజ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో ర్యాలీ సాగింది. పాక్ దుచ్చర్యలను విజయవంతంగా తిప్పికొడుతున్న భారత సైన్యం వీరోచితంగా పోరాడుతోందన్నారు. ఈ ర్యాలీలో ప్రధాని మోడీ , అమిత్ షా , రాజ్ నాథ్ సింగ్ లను ప్రశంసించారు. యుద్ధంలో వీరమరణం పొందిన జవానులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై విఎస్ వీరభద్రరావు , బలుసు రఘురామయ్య , కూనపరెడ్డి సత్యనారాయణ , కోడూరు అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు యలమంచిలి మండలంలో మంత్రి 'నిమ్మల'చే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

యలమంచిలి,మేజర్‌న్యూస్: యలమంచిలి మండలంలో ఈనెల 12వ తేదీ సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నట్లు టిడిపి మండల అధ్యక్షులు మామిడిశెట్టి పెద్దిరాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖమంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు హాజరుకానున్నట్లు చెప్పారు. రూ. 126.50 లక్షల వ్యయంతో చేపట్టిన పెనుమర్రు ,మేడపాడు, దొడ్డిపట్ల రోడ్డులో బ్రాంచ్ ఛానల్ సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన, రూ 17.67లక్షలు తో మే డపాడు, నేరేడుమిల్లి, దొడ్డిపట్ల ఛానల్ తవ్వకం పనులకు ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు ఆయన చెప్పారు. కూటమి నాయకులు అంతా పాల్గొని ఈ కార్యక్రమంను జయప్రదం చేయవలసిందిగా మామిడి శెట్టి పెద్దిరాజు కోరారు.

## నేడు జిల్లా అంతటా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ



ఏలూరు మేజర్ న్యూస్: ఈ నెల 12వ తేదీ సోమవారం నుండి ప్రజాఫిర్యాదుల స్వీకరణ "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" కార్యక్రమం మండల, డివిజనల్ మున్సిపల్ స్థాయిలో అమలు జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు."ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల,డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు.అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు,డివిజనల్ కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో సమర్పించుకోవచ్చునన్నారు.ప్రజలకి పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, డివిజనల్ , మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు తెలిపారు.ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## శాఖా గ్రంథాలయంలో మాతృ దినోత్సవ పుస్తకావిష్కరణ



నరసాపురం, మేజర్ న్యూస్ : ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయం నందు వేసవి జ్ఞాన తరగతులలో భాగంగా ఆదివారంమదర్ తెరిసా జీవిత చరిత్రచదివించడం రీ సోర్స్ పర్సన్ సిహెచ్ శ్రీనివాస్ పిల్లలకు చిత్రలేఖనంలో శిక్షణ స్పోకెన్ ఇంగ్లీష్ లో శిక్షణ ఇవ్వడం జరిగింది.గె ల్లి శ్రీనివాస్ యోగ క్లాసులులో శిక్షణ ఇచ్చారు. అనంతరం సమ్మర్ క్లాసెస్ లో నేర్చుకున్న అంశాలపై రిసోర్స్ పర్సన్ శాస్త్రవేత్త సుబ్బారావు వారంత పు పరీక్ష నిర్వహించారు. మాతృ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాతృమూర్తులు రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు డాక్టర్ సిరిగినీడి రాజ్యలక్ష్మి తల్లులు గురించి పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ అమ్మబిఅ అంటే అనురాగం,మ అంటే మమకారానికి ప్రతీక అమ్మ. అటువంటి అమ్మ కడుపులో నుండే మనము వచ్చాము నవ మాసాలు మోసి కని పెంచి మనలను ఉన్నత స్థితిలో ఉంచడానికి శాయ శక్తుల కృషి చేస్తుందన్నారు. ఆత్మవిశ్వాసానికి ప్రతీక అమ్మ అటువంటి అమ్మను జాగ్రత్తగా చూసుకొనవలసిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు. మట్ట సుధీర్ మోహన్ మాట్లాడుతూ1908లో అన్న జురీస్ ప్రారంభించిన మాతృ వందన కార్యక్రమం కాలక్రమేనా మాతృ దినోత్సవంగా రూపొందిందని, అమ్మకు ప్రేమతో పుస్తకాన్ని రిలీజ్ చేసి మాతృమూర్తులకు ఆ పుస్తకాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో చెన్న లక్ష్మి, పిప్పళసుప్రజ ,సూర్యం బాబు, కె.వి రావు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ వేసవిజ్ఞాన తరగతులు జూన్ 6వ తేదీ వరకు జరుగుతాయని పిల్లలందరూ సద్వినియోగం చేసుకొనవలసిందిగా గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కేజే ఎస్ ఎల్ కుమారి తెలిపారు.

## బెల్ట్ షాపు నిర్వాహకుడి అరెస్టు

### 6 మద్యం సీసాల స్వాధీనం



పాలకొల్లు, మేజర్‌న్యూస్ : ప్రోహిబిషన్ , ఎక్సైజ్ స్టేషన్ ఆదివారం నిర్వహించిన దాడులలో పోడూరు మండలం, కవిటం గ్రామంలో ఎంసి రెడ్డి అను వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్దనుండి 6 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు,ఈ దాడులలో ఎస్ఐలు పి.మహేష్, జి.రఘు సిబ్బంది పాల్గొన్నారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పాలకొల్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ తెలియ చేశారు.

## ఆప్కాబ్ చైర్మన్ 'గన్ని'కి శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నేతలు



భీమడోలు, మేజర్ న్యూస్:ఆదివారం ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో ఏలూరు జిల్లా డిసిసిబి చైర్మన్ , రాష్ట్ర ఆప్కాబ్ చైర్మన్ పదవి పొందిన ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షుడు గన్ని వీరంజనేయులును జంగారెడ్డిగూడెం టీడీపీ నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన పదవి మరింత బాధ్యత పెంచుతుంది అని అన్నారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు, మండల అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ, పరిమి సత్యనారాయణ, కొండ్రెడ్డి కిషోర్, చెరుకూరి శ్రీధర్, గుమ్మడి ప్రసాద్, కొఠారి ప్రసాద్, బలరాం రామ్మోహన్, అల్లూరి రామకృష్ణ, తాళ్లూరి వెంకటేశ్వరరావు, సాయి, నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘనంగా వైసిపి ఆత్మీయ సమ్మేళనం



కుకునూర్, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని చర్చి హాస్టల్ ప్రాంగణంలో వైయస్ఆర్సీపీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు తాండ్ర రాజేష్ మాట్లాడుతూ దాదాపు సంవత్సరం తర్వాత కుకునూర్ లో మొదటి సమావేశం నిర్వహించడం జరుగుతుందని అలాగే కార్యకర్తలు నాయకులు అందరూ కలిసి ఎటువంటి కులము మతము వర్గము ప్రాంతము బేధాలు లేకుండా అందరం కలిసికట్టుగా పనిచేయాలని అప్పుడు మాత్రమే పార్టీకి పునర్ వైభవం వస్తుందని కార్యకర్తకి ఆపద వచ్చిందంటే నాయకులు అందరూ సహకారంతో మంచి భరోసా కల్పించాలని వారు అన్నారు అనంతరం నాయకులను శాలువాతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో రావు మీనా వినోద్ బాలకృష్ణారెడ్డి వసంత్ కుమార్ బట్టు వీరబాబు పగిళ్ల అల్లేష్ నరసింహారావు బట్టు రమేష్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## ఈడా చైర్మన్‌గా పెద్దిబోయిన శివప్రసాద్



ఏలూరు,మేజర్‌న్యూస్ : ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (ఈడా) చైర్మన్ గా సీనియర్ టిడిపి నాయకులు, పార్టీ నగర కమిటీ అధ్యక్షులు పెద్దిబోయిన శివప్రసాద్ ను నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, (చంటి) సిఫారసు మేరకు ఈనియామకం జరిగింది.కాగా పెద్దిపోయిన శివప్రసాద్ కు పలువురు టిడిపి నేతలు శుభాకాంక్షలు తెలిపారు.

# చాగంటిని సత్కరించిన 'దేశం' నేత కొవ్వలి నాయుడు

**నర్సాపురం,మేజర్‌న్యూస్:** డీసీఎంఎస్ ఛైర్మన్‌గా నియమితులైన చాగంటి మురళీకృష్ణ (చిన్న)ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కొవ్వలి ఫౌండేషన్ ఛైర్మన్ కొవ్వలి యతి రాజ రామ్మోహన్ నాయుడు సత్కరించారు. ఈ సందర్భంగా ఆదివారం రాత్రి చాగంటి నివాసంలో ఆయన కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పుష్పగుచ్ఛం అందించి, సాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు కొవ్వలి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయుడు మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేయటం వల్ల తగిన గుర్తింపు లభించిందని, మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.



## శ్రీజగన్నాధుని బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే డాక్టర్ కామినేని



**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** ముదినేపల్లి మండలం వడాలి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సుభద్రబలరామసహితశ్రీ జగన్నాథస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే డాక్టర్ కామినేనిశ్రీనివాస్‌స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ టిడిపి కన్వీనర్ వీరమల్లు నరసింహారావు,ఆలయ ఇవో సింగనపల్లి శ్రీనివాసరావు , అర్చకులు వేదమంత్రాలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.పూజలుచేసి తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు , మండల టిడిపి అధ్యక్షులు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి , నాయకులు చలసాని జగన్ మోహన్ రావు ,పరసా విశ్వేశ్వరరావు , పోసిన పాండురంగారావు , బొంగు రవికుమార్ ,దావు నాగరాజు, వీరంకి వెంకటేశ్వరరావు , సత్యవోలు నాగలక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

## ఆరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాతృ దినోత్సవ వేడుకలు



**తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం సత్యవతి నగర్ లో గల విశ్వ విజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠము నందు ఆరా ఫౌండేషన్ యోగ సభ్యులు మాతృ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆరా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, యోగ గురువు కరిబండి రామకృష్ణ అధ్వర్యంలో తల్లులు అందరికీ వాళ్ల పిల్లల చేత పుష్పాలతో పాద పూజ చేయించారు. సభలో ఉన్న మహిళ మూర్తులం దారికి పుష్పాలతో పాద పూజను తాను చేసి శిష్యులు అందరిచేత చేయించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తల్లి పట్ల వారికి ఉన్న ప్రేమను వ్యక్తం చేశారు. తల్లి విలువను తెలుసుకుని, తలుచుకుని భావోద్వేగం తో తల్లిని గుర్తు చేసుకున్నారు ఆమె గొప్పతనం బ్రతికి ఉండగానే తెలుసుకుని ప్రేమగా చూసుకోవాలి అని సభలో ఉన్నవారిని కోరుతూ అందరి మనస్సులను స్పందించేలా చేశారు. అనంతరం పళ్ళు, స్వీట్స్ తల్లులు అందరికీ తినిపించి వారి ఆశీస్సులు పొందారు. తల్లి కడుపు చల్లగా అనే దీవెనను గుర్తు చేస్తూ అందరి కడుపు చల్లగా ఉండాలని రాగి జావ ను ఏర్పాటు చేసి అందరికీ పంచారు. ఈ కార్యక్రమంలో అపర్ణ ప్రసాదు, సూరిబాబు, కృష్ణ, రాజు, లయన్ లక్ష్మీనారాయణ లయన్ త్రిమూర్తులు యోగా బృంద సభ్యులు హాజరైనారు.

## శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంచే ద్వారకా తిరుమల వెంకన్న స్వామికి పట్టువస్త్రాలు





**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** చిన్న తిరుపతిగా పేరొందిన ద్వారకా తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు సందర్భంగా విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వం`స్వామి వార్ల దేవస్థానం నుండి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయ కార్యనిర్వాహణా ధికారి , డిప్యూటీ కలెక్టర్ వి.కె.శీనానాయక్ దంపతులు,వేద పండితులు ఆదివారం సాయంత్రం స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. కార్యనిర్వాహణాధికారి దంపతులను ద్వారకా తిరుమల దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఎన్. వి. ఎస్. ఎన్. మూర్తి స్వాగతంపలికి,ఆలయ మర్యాదలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు శ్రీ లింగంబొట్ల దుర్గా ప్రసాద్, ఉప ప్రధాన అర్చకులు శ్రీ శంకర శాండిల్య, వేద పండితులు, అర్చకులు పాల్గొన్నారు.

# మెకానిక్‌లు సంఘటిత శక్తిగా ఎదగాలి






### -కృష్ణజిల్లా టూ వీలర్స్ వర్కర్స్ హెల్పర్స్ అసోసియేషన్

**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** టు వీలర్స్ మెకానిక్‌లు సంగటిత శక్తిగా ఎదగాలని కృష్ణాజిల్లా టూవీలర్స్ వర్కర్స్ హెల్పర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆసిఫ్ వలి అన్నారు. టూ వీలర్స్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం ముదినేపల్లి పూర్ణిమ థియేటర్ లో జరిగింది ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు అసిఫ్ వలి , రాష్ట్ర అధ్యక్షులు దాయనేని ధర్మారావు మాట్లాడుతూ టూ వీలర్స్ మెకానికులు వారి సహాయకులతో అంకిత భావంతో పని నేర్పించి వారి జీవనోపాధికి దోహదపడాలని , మెకానికులు ఐక్యమత్యంతో ఉండి ఒకరికొకరు చేదోడుగా ఉండాలన్నారు. ప్రభుత్వ పరంగా ఆర్థిక సహకారాన్ని పొందేందుకు కృషిచేస్తామన్నారు. సమావేశం లో నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. జిల్లా కమిటీ అధ్యక్షులుగా ఎం వెంకటేశ్వరరావు , కార్యదర్శి ఎస్కె యుసఫ్ ట్రెజరర్‌గా పణీంద్ర,కార్యవర్గ సభ్యులు ఎస్.కెసులేమాన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వివిఎస్ వీరభద్రరావు, ముదినేపల్లి మండల అధ్యక్షులు సిహెచ్ నాగరాజు , సభ్యులు నానాజీ ,ఆది,శేఖర్,సురేష్ , జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో టూ వీలర్ మెకానికులు , హెల్పర్లు పాల్గొన్నారు.

## వైద్య సేవలను సద్వినియోగం చేసుకోండి






**ఉండి,మేజర్‌న్యూస్:** వైద్యం నేడు చాలా ఖరీదు అయినదని వైద్యసేవలను సద్వినియోగంచేసుకోవాలని ఉండి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌ఛార్జి జుత్తిగ నాగరాజు అన్నారు. మండల కేంద్రం అయిన ఉండి లయన్స్ క్లబ్ ఆడిటోరియంలో ఆదివారం లయన్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగరాజు మాట్లాడుతూ డాక్టర్లు మంచి మనసు చేసికొని వచ్చి ఉచిత వైద్య సేవలు గ్రామీణ ప్రాంతంలో అందించటంఅభినందనీయంఅన్నారు ఈ క్యాంపులో డా. గోపినాథ్,డా. నిరుపమ, డా. పవన్, డా. శ్రీవైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ సత్తి బ్రహ్మారెడ్డి, డి సి ఉపాధక్షులు మంతెన సాయి లచ్చిరాజు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి పొత్తూరి వెంకటేశ్వరరాజు, డాక్టర్ గాదిరాజు రంగరాజు, రుద్రరాజునరసరాజు,బుద్ధరాజు సుబ్బరాజు, కన్నెగంటి రూత్ కళ, వేగేశ్న అనంత లక్ష్మీ, భూపతిరాజు హరనాథ్ రాజు, ముదునూరి విజయ, గాదిరాజు వెంకటేశ్వరరాజు,తదితరులు పాల్గొన్నారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

## జిల్లా గ్రంథాలయంలో 11వ రోజు వేసవి విజ్ఞాన కార్యక్రమాలు



**ఏలూరు, మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులు 11వరోజు వినోదంగా సాగాయి. ముందుగా విద్యార్థుల చేత గ్రంథాలయ సిబ్బంది కథలు చదివించడం, కథల్లోని నీతినివివరించడం,చదవడం మాకిష్టం కార్యక్రమాలు జరిగాయి.అనంతరం రిసోర్స్ పర్సన్ కే.తరుణ్ విద్యార్థులకు భారత దేశస్వాతంత్ర్యసమర యోధుల జీవిత విశేషాలపై జనరల్ నాలెడ్జ్, క్విజ్ పోటిలు, సైన్స్ లోని ప్రాథమిక అంశాలు, సులభంగా వేదగణితం నేర్చుకోవడంఎలా? పై క్లుప్తంగా శిక్షణను అందించారు.

అనంతరం ఎస్.మహీధర్ రిసోర్స్ పర్సన్ విద్యార్థులకు మైండ్ మేమరీ గేమ్స్, సరదా ఆటలుఆడించారు.ఈ శిక్షణ తరగతులను డిప్యూటీ లైబ్రేరియన్ ఎ.నారాయణరావు పర్యవేక్షించారు. వీటిలో కథలు, కథనాలు, నృత్యాలు,డ్రాయింగ్ ,జనరల్ నాలెడ్జ్,క్విజ్, సృజనాత్మక కృత్యాలు, కాగితంతోబొమ్మల తయారి, పేపర్‌ఆర్ట్, పెయింటిం గ్ చిత్రాలు,శిక్షణఇచ్చుటకు రిసోర్స్ పర్సన్లను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంధి బి.రమేష్,ఎమ్ డిఅస్లాంపాషా, విద్యార్థులు తధితరులు పాల్గొన్నారు.

# జెఎన్టీయుకెలో 'రీసెర్చ్ కాన్క్లేవ్-2025' సదస్సు





**కాకినాడ,మేజర్‌న్యూస్** : జెఎన్‌టియుకె ప్రాంగణంలో ఆదివారం అలూమ్ని ఆడిటోరియం నందు యూనివర్శిటీ రీసెర్చ్ & డెవలప్‌మెంట్ (ఆర్&డి) డైరెక్టరేట్ ఆధ్వర్యంలో జాతీయ సాంకేతిక దినోత్సవాన్ని పురస్కరించుకుని రీసెర్చ్ స్కాలర్స్‌కు 'రీసెర్చ్ కాన్‌క్లేవ్-2025' సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి హైదరాబాద్‌లోని కాగ్నోల్యాబ్స్ సిఇఓ డా.ఎం.యోగేశ్వరరావు ముఖ్యఅతిథిగా విచ్చేయగా ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్‌కె.ప్రసాద్ ఛైర్మన్‌గా వ్యవహరించారు. ఆర్&డి డైరెక్టర్ ప్రొ.వి.రవీంద్ర సదస్సుకు కన్వీనర్‌గా వ్యవహరించగా యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ. ఎన్.మోహన్‌రావు, యుసిఇఎన్ ప్రిన్సిపాల్ ప్రొ. సిహెచ్. శ్రీనివాసరావులు కో-కన్వీనర్లుగాను, డైరెక్టర్‌లు ప్రొ. ఏ.గోపాలకృష్ణ, ప్రొ. ఎంహెచ్‌ఎం.కృష్ణప్రసాద్, ప్రొ. బి.టి.కృష్ణ లు కో-ఆర్డినేటర్లుగా వ్యవహరించారు.ఈసందర్భంగా కాగ్నోల్యాబ్స్ సిఇఓ డా.ఎం.యోగేశ్వ రరావు 'ఉత్సుకత నుండి లక్ష్యం వరకు: పరిశోధనా శక్తి' అనే అంశంపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా రీసెర్చ్ స్కాలర్స్‌కు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా మన ఆలోచనలను, ఆవిష్కరణలను పంచుకోవడానికి మంచి వేదికగా నిలుస్తుందన్నారు. పరిశోధనా విభాగంలో అనేక అంశాలు ఉంటాయని, పరిశోధనలో నాణ్యత, పరిశోధన-పరిశ్రమల అనుసంధానం, ప్రపంచ పరిశోధనా ధోరణి వంటిఅంశాలను వివరించారు. సమస్యలను పరిష్కరించడం, ఆవిష్కరణ, అభివృద్ధి, ఆర్థిక వృద్ధి, జ్ఞాన విస్తరణ వంటి అంశాలు పరిశోధన యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. పరిశోధనా విభాగానికి సంబంధించి పేపర్ ప్రజంటేషన్‌లో 2017 మరియు 2022లో ప్రపంచ వ్యాప్తంగా చైనా, అమెరికా దేశాలు మొదటి రెండు స్థానాలలో ఉండగా 1,91,590 పేపర్స్‌తో భారతదేశం నాల్గవ స్థానంలో నిలిచిందన్నారు. ప్రస్తుత సాంకేతికత తరుణంలో రీసెర్చ్ స్కాలర్స్ ముఖ్యంగా ప్రపంచ పరిశోధనా ధోరణులను దృష్టిలో ఉంచుకుని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ & మెషిన్ లెర్నింగ్‌పై పరిశోధన, ఇంటర్‌డిసిప్లినరీ కొలాబొరేషన్, స్థిరమైన మరియు పర్యావరణ అనుకూల సాంకేతికతలు, అంతరిక్ష అన్వేషణ మరియు క్వాంటమ్ కంప్యూటింగ్‌పై దృష్టి సారించాలన్నారు.ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్‌కె.ప్రసాద్ మాట్లాడుతూ రీసెర్చ్ కాన్‌క్లేవ్ ద్వారా పరిశ్రమ, విద్యాసంస్థలు, పరిశోధక విద్యార్థుల మధ్య అంతరాన్ని తగ్గించడానికి మరియు వినూత్న పరిశోధన, సహకారాన్ని ప్రోత్సహించేందుకు రూపొందించబడిన కార్యక్రమం అని పేర్కొన్నారు. ఇందులో భాగంగా పరిశ్రమ నిపుణులు, విద్యా నిపుణులు, రీసెర్చ్ స్కాలర్స్ మధ్య అర్థవంతమైన పరస్పర చర్యలను, జ్ఞాన మార్పిడిని సులభతరం చేయడానికి రూపొందించబడిందన్నారు. ఇటువంటి సమావేశాల ద్వారా పర్యావరణ, సామాజిక మరియు ఆర్థిక సవాళ్లను పరిష్కరించడానికి విభిన్న రంగాల సంభాషణ, జ్ఞాన భాగస్వామ్యం, సహకారాన్ని సులభతరం చేయడంతో పాటు ప్యానెల్ చర్చలు నిర్వహిస్తారన్నారు. సాంకేతిక అభివృద్ధి, సాంకేతిక స్థిరత్వం ద్వారా ప్రపంచవ్యాప్తంగా భారతదేశం 40% ఎగుమతులను చేస్తుందన్నారు. గతంలో మన రూపాయి విలువ రెండు డాలర్లతో సమానంగా ఉండేదని, మళ్లీ దాన్ని అందిపుచ్చుకునేలా పరిశోధనలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. మన రాజధాని అమరావతిని క్వాంటమ్ వ్యాలీగా తీర్చిదిద్దేందుకు నూతన ఆవిష్కరణలకు వేదికగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేందుకు సిఎం చంద్రబాబునాయుడు గారు రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ప్రారంభించడం జరిగిందని, దీని ద్వారా 20వేల మందిని ఎంటర్‌ప్రెన్యూర్స్‌గా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. జెఎన్‌టియుకె యూనివర్శిటీ పరిశోధనలకు అధిక ప్రాధాన్యతనిస్తుందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని రీసెర్చ్ స్కాలర్స్‌కు త్వరలో యూనివర్శిటీలో సెంట్రలైజ్డ్ రీసెర్చ్ సదుపాయం, లైబ్రరీ సదుపాయం, మౌలిక వసతుల కల్పన, మ్యాట్‌ల్యాబ్‌సాఫ్ట్‌వేర్‌వంటి సదుపాయాలను కల్పించనున్నామన్నారు.ఆర్&డి డైరెక్టర్ ప్రొ.వి.రవీంద్ర మాట్లాడుతూ ఈ రీసెర్చ్ కాన్‌క్లేవ్ ద్వారా వివిధ రంగాలకు చెందిన పరిశోధనా విద్యార్థులు మరియు ఆవిష్కర్తలను ఒకచోట చేర్చి నూతన ఆవిష్కరణా ఆలోచనలను పంచుకోవడం జరుగుతుందన్నారు. వివిధ పరిశోధనా రంగాలలో కొత్త ఆలోచనలు, పద్ధతులు, సాంకేతికతలను ప్రేరేపించడానికి ప్రయత్నిస్తుందన్నారు. పోఖ్రాన్‌లో 1998 మే 11న భారతదేశం అణుబాంబులను విజయవంతంగా పరీక్షించడంతో ఈ రోజు భారతదేశ సాంకేతిక ఆవిష్కరణల చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిపోయిందని, అందువలన ప్రతీ ఏడాది ఈరోజున జాతీయ సాంకేతిక దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామన్నారు. అలాగే పాకిస్తాన్‌తో జరుగుతున్న యుద్ధంలో వీరోచితంగా పోరాడుతున్న భారతదేశ సైనికుల పోరాటపటిమకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. రీసెర్చ్ కాన్‌క్లేవ్‌కు 210 మంది హాజరు కాగా వారిలో 110మంది పోస్టర్ ప్రజంటేషన్ ఇవ్వడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్, ఓఎస్‌డి ప్రొ.డి.కోటేశ్వరరావు, డైరెక్టర్‌లు,మాజీ ఉపకులపతులు, సీనియర్ ప్రొఫెసర్‌లు, విభాగాధిపతులు,బోధన&బోధనేతర సిబ్బంది, జెఎన్‌టియుకె మరియు అనుబంధ కళాశాలల పరిశోధక విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మన్యం కవిని వరించిన జాతీయ పురస్కారం



**చింతూరు, మేజర్ న్యూస్** : ప్రపంచంలోనే అతి పెద్ద సాహిత్య సంస్థగా పేరొంది సాహిత్య చరిత్రలో ప్రభంజనం సృష్టిస్తున్న ఐయస్ఓ గుర్తింపు పొంది తెలుగు భాష - తెలుగు సంస్కృతి తెలుగు వైభవం- తెలుగు సాహిత్యం - తెలుగు కళలు పరిరక్షణ కోసం నిరంతరాయంగా సాహిత్య కార్యక్రమాలతో దూసుకువెళ్తున్న శ్రీశ్రీ కళావేదిక మే 10,11 తేదీలలో ఏలూరులో నిర్వహించిన ప్రపంచ సాహితీ సంబరాలు కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒరిస్సా, ఛత్తిష్ గడ్, గుజరాత్, చెన్నై, కర్ణాటక రాష్ట్రాలనుండి 1000 మందికి పైగా కవులు కళాకారులు, రచయితలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో మన్యం కవి నూనె రమేష్ ను సాహిత్య, సామాజిక రంగంలో చేస్తున్న సేవలనుగుర్తించి "జాతీయ యువ కీర్తి" ప్రతిభా పురస్కారాన్ని శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ సియిఓ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, ప్రపంచ ప్రసిద్ధ గజల్ గాయకులు గజల్ శ్రీనివాసు, శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ సమన్వయ కర్త కొల్లి రామావతి, జాతీయ మహిళా అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం, జాతీయ మహిళా అధ్యక్షురాలు చిట్టె లలిత, సాహితీ సంబరాల కన్వీనర్ పార్థసారధి ఇతర రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు.

మూడు ప్రపంచ రికార్డ్ కవి సమ్మేళనాలలో పాల్గొని ప్రపంచ రికార్డ్స్ లో పేరు నమోదు చేసుకొని, పదుల సంఖ్యలో జాతీయ శతాదిక కవి సమ్మేళనాల పురస్కారాలు పొంది,ఐదు వందలకు పైగా సామాజిక ఈతివృత్తాలతో కవితలు వ్రాసి, రెండు తెలుగు రాష్ట్రాలే కాక ఇతర రాష్ట్రాలలో కూడా సాహితీ పురస్కారాలు పొంది అనతి కాలంలోనే జాతీయ అవార్డు గెలుచుకున్న కవి రమేష్ ను గ్రామస్తులు, మండల ప్రముఖులు, స్నేహితులు అభినందించారు. ఇంతటి ఘనత సాధించడం పట్ల నూనె రమేష్ తల్లిదండ్రులు నూనె అజరయ్య దంపతులు ఆనందం వ్యక్తం చేసారు.

## నేడు 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ' నిర్వహణ- ఆర్డీఓ శ్రీరమణి



**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్** : సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహణ జరుగుతుందని, ఆర్డీఓ కె.శ్రీరమణి తెలిపారు. కావున డివిజన్‌లోని 11 మండలాల పరిధిలో గల ప్రజలు ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను సద్వినియోగం చేసుకోవలసినదిగా తెలిపారు.

## స్పోకెన్ ఇంగ్లీష్, పుస్తక పఠనంపై విద్యార్థులకు అవగాహన

**- పాఠకులకు జిగిని రాజేష్ ఖన్నా కూలింగ్ వాటర్ ఫిల్టర్ బహుకరణ**



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్** :పెద్దాపురం శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణా తరగతులలో భాగంగా గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ఆదివారం ఉపాధ్యాయులు విద్యార్థులకు పుస్తక పఠనం, స్పోకెన్ ఇంగ్లీష్, గణితం, సైన్స్, తెలుగులో నామవాచకాలపై వివరించడం జరిగింది. దీనిలో భాగంగా పెద్దాపురానికి చెందిన ప్రముఖ దాత జిగిని రాజేష్ ఖన్నా గ్రంథాలయ పాఠకుల ఉపయోగార్థం కూలింగ్ వాటర్ ఫిల్టర్‌ను బహుకరించారని, గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జిగిని రాజేష్ ఖన్నా డిఎస్సీ అభ్యర్థుల ఉపయోగార్థం స్టడి మెటిరియల్ అందజేశారని, ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిగిని రాజేష్ ఖన్నాను, వారి తండ్రి జిగిని లక్ష్మణరావును శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత తెలుగు లెక్చరర్ డా.జోశ్యుల కృష్ణబాబు, రాళ్ళపల్లి వెంకటేశ్వరరావు, గ్రంథాలయ సిబ్బంది బుల్లియ్య, కొమ్మన అప్పారావు, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యధావిధిగా గ్రీవెన్స్ కార్యక్రమం

**అమలాపురం,మేజర్‌న్యూస్** : ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమం ఈనెల 12 సోమవారం ఉదయం 10 గంటలనుండి యధావిధిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టరేట్లోని గోదావరి భవన్ లో జరుగునని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ సమస్యలను జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువచ్చి పరిష్కార మార్గాలు పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లాస్థాయితోపాటు డివిజన్, మండలం,మున్సిపల్ స్థాయి లో కూడా గ్రీవెన్స్ కార్యక్రమం జరుగునని కలెక్టర్ పేర్కొన్నారు.

డివిజన్ స్థాయి గ్రీవెన్స్ కార్యక్రమం జిల్లాలోని మూడు రెవెన్యూ డివిజనల్ అధికారుల కార్యాలయాలలో జరుగుతాయని డివిజనల్ స్థాయి అధికారులు అందరూ సంబంధిత రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయాలలో పాల్గొంటారన్నారు.

మండల స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమం సంబంధిత మండల పరిషత్ కార్యాలయాల్లో నిర్వహిస్తారని..ఈ కార్యక్రమంలో సంబంధిత మండల తహసిల్దార్లు, మండల అభివృద్ధి అధికారులతోపాటు మండల స్థాయి అధికారులు అందరూ తప్పనిసరిగా గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొనాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

# అన్నవరప్పాడు వెంకన్న సన్నిధిలో తులసి బృందార్చన కార్యక్రమం





-స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఈవో మీసాల రాధాకృష్ణ దంపతులచే తులసి మొక్కల పంపిణీ

-అంగన్వాడి ఓసూరి రామలక్ష్మి శ్రీనివాస్ దంపతులుచే ఉచిత ప్రసాద వితరణ

**పెరవలి, మేజర్‌న్యూస్ :** స్త్రీ సౌభాగ్యం వృద్ధి చెందాలి అనే సంకల్పంతో తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం అన్నవరప్పాడు వెంకన్న ఆలయంలో మే 11వ తేదీ ఆదివారం తులసి బృందార్చన అనే కార్యక్రమం ఆలయ కార్యనిర్వహణాధికారి మీసాల రాధాకృష్ణ దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణ మహోత్సవాలలో భాగంగా నాలుగవ రోజు ఆదివారం ఆలయంలో ఈ తులసి బృందార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తులసి మొక్కలకు అర్చనలు జరిపి ఆలయ ఈవో మీసాల రాధాకృష్ణ దంపతులు తులసి మొక్కలను భక్తులకు పంపిణీ చేశారు. స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు అన్నవరప్పాడు అంగన్వాడి ఓసూరి రామలక్ష్మి శ్రీనివాస్ దంపతులు ఉచిత ప్రసాదవితరణ చేశారు.అన్నవరపాడులో వేంచేసియున్న శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవాలు గురువారం ప్రారంభమై అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అన్న వెంటనే వరాలిచ్చే అన్నవరప్పాడు వెంకన్న గా ఇక్కడ ప్రసిద్ధి చెందిన శ్రీవారిని భక్తులు ఏడు శనివారాలు దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు. స్కూళ్లకు సెలవులు కావడంతో ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి దర్శనానికి విచ్చేశారు. శ్రీవారి సేవకులు అధిక సంఖ్యలో పాల్గొని తులసి మొక్కలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం ఆధ్వర్యంలో కృష్ణ తులసి లక్ష్మీ తులసి మొక్కలను ఒకే కుండీలో పెంచి వాటిని భక్తులకు పంపిణీ చేశారు. పంపిణీ చేసిన తులసి మొక్కలను ఇంటి తులసి కోటలో ఇంటి ఆవరణలో పెంచుకోవడం ద్వారా ఆయురారోగ్యాలు పొందవచ్చు అని ప్రత్యేక తులసిపూజలునిర్వహించిన వేదపండితులుభక్తులకు వివరించారు స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులు అందరికీ దేవస్థానం ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో ఉచిత అన్న ప్రసాదం వితరణ దిగ్విజయంగా చేస్తున్నామని ఆలయ కార్యనిర్వహణాధికారి మీసాల రాధాకృష్ణ తెలియజేశారు.

# ప్రైవేటు బస్సు ఢీకొని ముగ్గురికి గాయాలు



**పెరవలి, మేజర్ న్యూస్ :** ఖండవల్లి జాతీయ రహదారి సెంటర్ వద్ద మే 11వ తేదీ ఆదివారం ప్రైవేట్ బస్సు ఢీకొని ముగ్గరికి గాయాలయ్యాయి.తాడేపల్లిగూడెం కి చెందిన కపిలేశ్వరపు రామకృష్ణ, తండ్రి. నాగేశ్వరరావు అను అతను తన భార్య మరియు కుమారిని తో కలసి బంధువుల ఇంటికి పెనుగొండ మండలం రామన్నపాలెం గ్రామానికి తన మోటార్ సైకిల్‌పై వెళుతుండగా ఖండవల్లి సెంటర్ కి వచ్చుసరికి ట్రావెల్ బస్ వెనుక నుండి గుద్దుట వలన ముగ్గురికి రక్త గాయాలు అయినట్లు, ముగ్గురిని తణుకు హాస్పిటల్ కి తరలించామని పెరవలి ఎస్సై ఎం వెంకటేశ్వరావు మేజర్ న్యూస్ కు తెలియజేశారు. ఈ సంఘటనపై పెరవలి ఎస్.ఐ యం.వేంకటేశ్వర రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఏపి ఈఏపి సెట్-2025 పరీక్షకు 3,61,299 మంది విద్యార్థులు దరఖాస్తు





**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి నేతృత్వంలో జెఎన్‌టియుకె ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్, అగ్రికల్చర్ & ఫార్మశీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపి ఈఏపి సెట్)-2025 ఆన్‌లైన్ ప్రవేశ పరీక్షకు ఆదివారం వరకు 3,61,299 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్లు ఏపి ఈఏపి సెట్-2025 ఛైర్మన్ మరియు జెఎన్‌టియుకె ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్‌కె.ప్రసాద్ తెలిపారు. ఇంజనీరింగ్ విభాగానికి 2,79,538 మంది దరఖాస్తు చేసుకోగా, అగ్రికల్చర్ & ఫార్మశీ విభాగానికి 80,849 మంది దరఖాస్తు చేసుకున్నారని, రెండు విభాగాలకు 912మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఏపి ఈఏపి సెట్‌కు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఈనెల 12వ తేదీ సోమవారం నుండి తమ హాల్‌టికెట్‌లను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.సోమవారం నుండి ఏపి ఈఏపి సెట్-2025 హాల్‌టికెట్‌లను విద్యార్థులు ఏపి ఈఏపి సెట్ వెబ్‌సైట్ https://cets.apsche.ap.gov.inతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన 'మనమిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ '9552300009' ఫోన్ నెంబర్ ద్వారా కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని కన్వీనర్ ప్రొ.వి.వి.సుబ్బారావు తెలిపారు. విద్యార్థులు తమ హాల్‌టికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకున్న తర్వాత వారికి కేటాయించిన పరీక్షా కేంద్రం యొక్క రూట్‌మ్యాప్‌ను తెలుసుకునేందుకు హాల్‌టికెట్ చివరి పేజీలో గూగుల్ మ్యాప్ ఇవ్వడం జరిగిందన్నారు. విద్యార్థికి కేటాయించిన పరీక్షా కేంద్రం యొక్క పూర్తి చిరునామాను https://cets.apsche.ap.gov.in /eapcet/Eapcet/EAPCET_Centers.aspx ద్వారా తెలుసుకోవడంతో పాటు గూగుల్ మ్యాప్‌ను పొందవచ్చునన్నారు. విద్యా ర్థులకు ఎటువంటి సందేహాలు ఉన్నా 0884-2359599, 0884- 2342499 ఫోన్ నెంబర్ల ద్వారా గాని, helpdeska-peapcet@ apsche.or మెయిల్ ఐడి ద్వారా గాని సంప్రదించవచ్చునని కన్వీనర్ ప్రొ.వి.వి.సుబ్బారావు తెలిపారు.

# కాకరపర్రు హైస్కూల్ 1990-95 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**పెరవలి, మేజర్ న్యూస్ :** కాకరపర్రు గ్రామంలో గల శ్రీ వెంకట శాస్త్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1990 – 1995 బ్యాచ్ పూర్వ విద్యార్థిని విద్యార్థుల సమ్మేళనం మే 11వ తేదీ ఆదివారం తమ కుటుంబ సభ్యుల సమక్షంలో ఉత్సాహంగా జరిగింది. ఈ పాఠశాలలో కలిసి చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు 30 సంవత్సరాల తర్వాత కుటుంబ సభ్యులతో సహా తిరిగి కలవడంతో వారి ఆనందోత్సవాలకు అల్లరికి అంతే లేకుండా పోయింది. తల్లితండ్రులు కూడా వచ్చిన పిల్లలు తమ తల్లిదండ్రులు చదువుకున్న పాఠశాల పరిసరాలలో కలయతిరిగారు.

# వీర జవాన్ మురళి నాయక్‌కు ఘన నివాళి



పిఠాపురం, మేజర్ న్యూస్ : "ఆపరేషన్ సింధూర్" లో భాగంగా పాకిస్తాన్ సరిహద్దుల్లో శత్రు సైనికులతో పోరాడుతూ వీరమరణం పొందిన తెలుగు జవాన్ మురళి నాయక్ కు సహృదయ మిత్రమండలి సభ్యులు, విద్యార్థులు ఘన నివాళి అర్పించారు. స్థానిక సూర్యరాయ గ్రంథాలయంలోని చెలికాని భావనరావు సభా సదన్ లో మిత్రమండలి సభ్యులు మరియు శిక్షణ పొందుతున్న విద్యార్థులు వీర జవాన్ కు పుష్పమాలలు సమర్పించి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... మురళి నాయక్ వారి తల్లిదండ్రులకు ఏకైక సంతానమని, శ్రీ సత్య సాయి జిల్లాలోని " కల్లి తండా " లో వీరి తల్లిదండ్రులు కూలి పనులు చేసుకుంటూ తమ కుమారుడిని చదివించారని, తాను ఎప్పుడు చనిపోయినా మిలిటరీ దుస్తుల్లోనే చనిపోవాలని తల్లిదండ్రులతో చెప్పేవాడని, తాను కోరుకున్నట్టుగానే అతి పిన్న వయసులో సైనిక దుస్తుల్లోనే వీరమరణం పొందిన గొప్ప దేశభక్తుడని, ప్రతి విద్యార్థి ఆయన లాంటి దేశభక్తిని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మిత్ర మండలి అధ్యక్షులు తోట శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు పోతుల శ్రీనివాసు, కొటేషన్ మండల ప్రధాన కార్యదర్శి సిహెచ్ సతీష్, సీనియర్ సభ్యులు కెవివి ప్రసాద్, కొమ్మనాపల్లి అప్పారావు, మహిళా కార్యదర్శి శ్రీమతి పావని, పోలీస్ కానిస్టేబుల్ కరుణ కమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# 3వ ఓపెన్ టైక్వాండో విజేత పిఠాపురం



**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా 3వ ఓపెన్ తైక్వాండో పోటీలు ఆదివారం స్థానిక భాష్యం పాఠశాల నందు నిర్వహించారు. పిఠాపురం జనసేన పార్టీ ఇన్చార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నల మూలల నుండి 200 మంది బాలబాలికలు పాల్గొన్నారు. విజేతలుగా మొదట స్థానంలో పిఠాపురం, రెండో స్థానంలో కాకినాడ, మూడో స్థానంలో అమలాపురం నిలిచింది. పోటీల అనంతరం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రగ్బి అసోసియేషన్ చైర్మన్ రామన్న రాజు, సభ్యులు ఇమ్మిడి శెట్టి నాగేంద్ర కుమార్, చైతన్య, కౌన్సిలర్లు అల్లవరపు నగేష్, రాయుడు శ్రీనివాసరావు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా భాష్యం స్కూల్ విద్యాసంస్థలు చైర్మన్ భాష్యం రామకృష్ణ, జోనల్ ఇంచార్జ్ గోవిందరాజులు పిఠాపురం భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ వేణు విజేతలను అభినందించారు. ఈ పోటీలో నిర్వహణ కార్యదర్శిగా పి. లక్ష్మణరావు వ్యవహరించారు.

## ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులకు
# ఎంపీ పుట్టా మహేష్ శుభాకాంక్షలు



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ శాసన సభ్యుడు గన్ని వీరాంజనేయులును ఆప్కాబ్ చైర్మన్ గా నియమించడం పట్ల ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఉంగుటూరు శాసనసభ్యుడిగా వ్యవహరించిన గన్ని వీరాంజనేయులు గత ఎన్నికల్లో మరోసారి పోటీ చేయాలని భావించగా, కూటమి పొత్తులో భాగంగా సీటు త్యాగం చేసినందుకు ఆప్కాబ్ చైర్మన్ పదవి ద్వారా అధినాయకత్వం సముచిత స్థానం కల్పించిందని ఎంపీ తెలిపారు. గన్ని వీరాంజనేయులకు కీలక పదవి ఇస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ కార్యరూపం దాల్చిందని ఎంపీ పేర్కొన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో తనతో పాటు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థుల విజయంలో కీలక పాత్ర పోషించిన గన్ని వీరాంజనేయులు కష్టానికి తగిన ప్రతిఫలం దక్కిందని ఎంపీ స్పష్టం చేశారు. టిడిపి ఆవిర్భావం నుంచి పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేసిన గన్ని వీరాంజనేయులుకు పదవుల కేటాయింపులో తగిన ప్రాధాన్యత లభించిందని ఎంపీ తెలిపారు. గన్ని వీరాంజనేయులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఎంపీ ఆకాంక్షించారు. ఆప్కాబ్ చైర్మన్‌గా నియమితులైన గన్ని వీరాంజనేయులుకు ఆదివారం సాయంత్రం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## దేశ సంరక్షణ కోసం స్వామి మలై యాత్ర
### ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్




**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం క్యాంపు కార్యాలయం నుండి విజయ యాత్రను ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ పాకిస్తాన్ ఎంతో మంది ప్రాణాలను తీసిన విషయం తెలిసిందే. ఇకపై ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా ఉండాలని ఆకాంక్షిస్తూ తమిళనాడులోని ఆరు క్షేత్రాలను ఆరుగురు జనసేన ఎమ్మెల్యేలు, వీర మహిళలు విజయ యాత్ర తో సందర్శించనున్నారు. భారతదేశం ఎటువంటి యుద్ధం లేకుండా విజయం సాధించిందని భావిస్తున్నాం. రక్తపాతం లేని యుద్ధం ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో నడుస్తుంది. భవిష్యత్తులో ఎటువంటి టెర్రరిజం జరిగినా దానికి పాకిస్తానే బాధ్యత వహించాలి. భారతీయులంతా బాగుండాలని కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో అడబాల నారాయణమూర్తి, పాలూరి వెంకటేశ్వరరావు, గుండుమోగులసురేష్, అడ్డగర్ల సూరి, అడబాల మురళి, చాపల రమేష్, మద్దాల మణికుమార్, రుద్ర రమేష్, దాగరపు శీను, పిడుగు రామ్మోహన్ బ్రదర్స్, ఎర్ర శీను, అనిల్, దారపురెడ్డి శ్రీను, గుండుమోగుల పద్మ ప్రియ, అడపా జమున, పెంటా రాజేశ్వరి,కసిరెడ్డి మధులత, సత్యవతి, మహాలక్ష్మి,గరగా విష్ణు ప్రియ, భారతి తదితరులు పాల్గొన్నారు.

## నిర్మానుష్యంగా
## పోలవరం మెయిన్ రోడ్డు



### ఉదయాన్నే భానుడి భగభగలు

**పోలవరం,మేజర్‌న్యూస్ :** పోలవరం మండలంలో ఆదివారం ఉదయంనుండేభానుడిభగభగలు ప్రారంభమయ్యాయి. ప్రజానీకాన్ని తారెత్తించాయి. ఎండ ప్రతాపానికి భయపడిన ప్రజానీకం ఇండ్లకే పరిమితం కావడంతో రోడ్లు నిర్మానుష్యంగామారి బంద్ వాతావరణాన్ని తలపించాయి .మరికొందరు బస్ షెల్టర్, స్థానిక హోటళ్ళు, సత్రం సమీపంలో చెట్లకింద తలదాచుకున్నారు. అంబేద్కర్ సెంటర్లో ఇటీవలఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రయాణీకుల దాహార్తి తీర్చడానికి ఉపయోగపడింది. కూల్ డ్రింకుల షాపులు, జ్యూసుల షాపులు, కొబ్బరిబొండాలు, తాటి ముంజలకు గిరాకీ పెరిగింది.

# విద్యార్థిని తల్లిదండ్రులకు న్యాయం చేయాలి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** గడ్డం సంతోష్ అనేటువంటి యువకుడు చేతిలో ప్రేమ పేరుతో మోసపోయి ఆత్మహత్య ప్రయత్నం చేసి మూడు రోజులుగాచావుతో పోరాటం చేసి ఆదివారం ఉదయం ఉదయం 4 గంటలకు మరణించినటువంటి తుంపాల మాధవి కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ, పి.డి.ఎస్.యు తల్లిదండ్రుల ఆధ్వర్యంలో మార్చురీ వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ నగర ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా ప్రేమ పేరుతో గెడ్డం సంతోష్ అనే యువకుడు తుంపాల మాధవి అనే విద్యార్థిని ప్రేమ పేరుతో వాడుకుని వాళ్ళ తల్లిదండ్రులు ప్రోత్సహంతో పెళ్లి చేసుకోను అని గడ్డం సంతోష్ విద్యార్థినికి చెప్పగా ఆ విద్యార్థిని తల్లిదండ్రులకు తెలియగా ఇరువురు పెద్దల సమక్షంలోయువకుడుని పెళ్లి చేసుకోమని అడిగారని తెలిపారు. యువకుడు వారి తల్లిదండ్రుల ప్రోత్సాహంతో చేసుకోవడం కుదరదు అని చెప్పినటువంటి నేపథ్యంలో మోసపోయానని గ్రహించి మనోవేదనకు గురైన తుంపాల మాధవి అనే విద్యార్థి మూడు రోజుల క్రితం పురుగుమందు తాగి ఆత్మహత్య ప్రయత్నానికి చేసింద న్నారు .గత మూడు రోజులుగా ఏలూరు ప్రభుత్వ హాస్పిటల్‌లో మృత్యుతో పోరాడి చనిపోయిందని వెంకట్రావు తెలిపారు. విద్యార్థి మృతికి కారణమైనటువంటి యువకుడిని , అతని తల్లిదండ్రులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే అయినటువంటి బడేటి చంటి కూడా విద్యార్థిని తల్లిదండ్రుల విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆదుకోవాలని కోరారు. పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు కాకి నాని మాట్లాడుతూ ఏ ప్రజల నమ్మకంతో సహకారంతో గడ్డం లుకరాజు అనే వ్యక్తి పాస్టర్ ఎదిగాడో అదే వ్యక్తి ఈరోజు వాళ్ళ చర్చికి వచ్చేటువంటి విద్యార్థినికి తమ కుమారుడు వల్ల అన్యాయం జరిగితే దాన్ని సరి చేయకపోగా మీ రేంజ్ వేరు మా రేంజ్ వేరు అనిమాట్లాడాడని ఆరోపించారు. వీరిని కఠినంగా శిక్షించాలని నాని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఎల్సి జిల్లా అధ్యక్షులు కె.వి రత్నం ఐఎఫ్టియు నగర ప్రధాన కార్యదర్శి ఎర్ర శ్రీనివాసరావు , కూరగాయల ముఠా నాయకులు వీరు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ పోలీస్ కేసులకు
# వైసిపి భయపడేది లేదు ..
### జిల్లా పార్టీ అధ్యక్షులు ముదునూరి



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** యడ్ల తాతాజీ కార్యాలయం ప్రాంగణంలో వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజు యడ్ల తాతాజీ కలిసి వైసీపీ శ్రేణులకు మనో ధైర్యం ఇచ్చారు. ఇటీవల కాలంలో నెల రోజుల వ్యవధిలో ఐదు కేసులు పోలీసులు కట్టడం పైన ఆందోళన వ్యక్తం చేస్తూ, ఇటువంటి కేసులకి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎవరు భయపడరని అన్నారు. పార్టీ కోసం పని చేస్తున్న వారిని ఎన్ని ఇబ్బందులు పెట్టినా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తారని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, చివరికి న్యాయమే గెలుస్తుందని ప్రసాదరాజు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ గుడాల శ్రీహరి గోపాల్ రావు (గోపి) , పట్టణ అధ్యక్షులు కోరాడ శ్రీను , కొరగింజల హనుమంతరావు , దిద్దే చిట్టి బాబు , చోటగిరి రమేష్, చే చేన్ను విజయ్ , పాలపర్తి కృపనాథ్, రావి పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోండి
### తాసిల్దార్ ఐవివి సత్యనారాయణ



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** కొత్త రేషన్ కార్డులు పొందేందుకు దరఖాస్తు చేసుకునే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని, నూతనముగా వివాహమైన వారు, ఉమ్మడి కుటుంబం నుండి వేరు రేషన్ కార్డు పొందగోరు వారు దరఖాస్తులు చేసుకోవాలని తాసిల్దార్ ఐవివి సత్యనారాయణ తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆధార్ కార్డులు తీసుకెళ్లి నమోదు చేయించుకోవాలన్నారు. జూన్ నెలలో కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ కోరారు.

## బస్‌సెల్టర్ ప్రారంభించిన డిఎస్‌పి



**పోలవరం,మేజర్‌న్యూస్ :** పోలవరం నియోజక వర్గ పరిధిలోని పంచాయతీ యడ్లగూడెం గ్రామంలో నిర్మించిన క్రి.శే.పొడుం సీతారామయ్య బస్ షెల్టర్‌ను పోలవరం డి.ఎస్.పి ఎం వెంకటేశ్వరరావు ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పోలవరం పంచాయతీ సర్పంచ్ పొడుం పుష్ప తన భర్త పొడుం సీతారామయ్య జ్ఞాపకార్థం ఈ బస్ షెల్టర్ తన సొంత ఖర్చులతో నిర్మించడం హర్షనీయమన్నారు. బస్ షెల్టర్ లో స్వతంత్ర పోరాట యోధుల చిత్రపటాలు పెట్టడంతో ఈ బస్టాండ్ లో కూర్చున్న ప్రయాణికులకు ప్రశాంత వాతావరణంలో కూర్చున్నట్లుగా ఉంటుందన్నారు. ఇంతటి మంచి కార్యక్రమాన్ని చేపట్టిన సర్పంచ్ పొడుం పుష్ప కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బస్టాండ్ ఆవరణంలో డిఎస్పి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి వైసిపి మండలఅధ్యక్షుడు బుగ్గ మురళీకృష్ణ,పంచాయతీ సర్పంచ్ కోరసిక శ్రీనుబోర్డుసభ్యులు మాజీ ఉపసర్పంచ్ మంగినకొండ, బుజ్జారావు మురళీ కృష్ణ గారు, పొడుం శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.